## పఠాభి పజిల్

2వ పేజీ తరువాయి

దేవివేసి"లా కనిపించిన వెన్నెల 'కయిత నాదయితే'లో "ప్రాయపుటిద భావమ్ముల/ ప్రోవటు వెలుగున్నెల/ విరహముతో వెదకి కొనగ/ ప్రియుల అడుగు చిన్నెల/ వనపథ ముల అనవుచుంది/ గడుసుమారి కన్నెల'గా మారిపోయింది. "ఫిడేలురాగాలలో నవ్యస్త్రీ హస్తాలు"గాబరా పుట్టించు/ ఆల్జీబ్రా గణిత శాస్త్రంలోని/ మహా సూత్రమును/ కుండలీకరించియున్న/ బిగ్ బ్రాకెట్ల లాగ విలసిల్లున్" అంటూ ఆ కవిత్వధోరణిలో వర్ణించిన పఠాభి, 'కయితనాదయితే'లో అచ్చమైన భావకవిగా" నీ కల హాసమాలికలకు/ వసంతకుసుమాల సంతలు సుమా/ ప్రియా విపుల నేత్రయుగ్మములనే/ నుతింపిగలనా" అంటూ హవాయిపడతిని స్తుతించాడు.

"ఫిడేలు రాగాలు"లో ఛందస్సు మీద తిరుగుబాటు చేసి, "నా ఈ వచన పద్యాలనే దుడ్డు కర్రలో/ పద్యాల నడుముల్ విరగదంతాన"ని హూంకరించిన పఠాభి 'కయిత నాదయితే'లో అంత్య ప్రాసలతో అనేక ప్రయోగాలు చేస్తూ కొత్త ఛందోరీతుల్ని పాటించాడు. దీన్నే ఆరుద్ర "పఠాభి పద్య రచనా సుమనోజ్ఞవిద్యలో ప్రవీణుడం'టూ ప్రస్తుతించాడు.

పఠాభిలోని వైరుధ్యాలకు "ఫిడేలు రాగాల డజన్" "కయిత నాదైయితే" అద్దం పడతాయి. ఫిడేలు రాగాలులో అనుసరించిన కవితావిధానాలన్నిటినీ 'కయిత నాదయితే'లో తిరగ్గొట్టడం కనపడుతుంది. అందువల్లనే పఠాభి తెలుగు సాహిత్యంలో యెప్పటికీ వొక పజిల్!

***

నిజానికి పఠాభిని గురించి కవిగా కూడా కంటే సినిమా దర్శకుడుగా చెప్పుకోవలసింది చాలా వుంది. ఆయన రాసిన "ఫిడేలు రాగాల" కంటే, తీసిన "సంస్కార" కన్నడ చిత్రం చాలా చాలా గొప్పది. భారతీయ చలన చిత్ర చరిత్రలో సత్యజిత్‌రే, మృణాల్‌సేన్, రిత్విక్ ఘటక్ లాంటి గొప్ప దర్శకుల వరసలో ముందు చేర్చదగిన వాడు పఠాభి. 'సంస్కార'లో పఠాభి (సినిమాల్లో టి. పట్టాభిరామరెడ్డి) సమాజాన్ని వెనక్కి నడిపించే సాంప్రదాయాలు, కాలం చెల్లిన విశ్వాసాలు, ఆచారాలను ముందు చూపుతో ప్రశ్నించాడు. కుల వ్యవస్థను యెదిరించాడు. అభివృద్ధి నిరోధకుల్ని విమర్శించాడు. మనిషికీ మనిషికీ మధ్య నెలకొనాల్సిన మానవతా విలువలను గురించి చెప్పాడు. సమాజం మీద తిరుగుబాటు చేస్తూ కొత్త సమాజాన్ని ప్రతిపాదించాడు.

'సంస్కార' దేశంలో సీరియస్ సినిమాను ఆశించే ప్రేక్షకుల మన్ననలందుకొంది. జాతీయ అవార్డు పొందింది. లొకార్నో అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల్లో కాంస్య విగ్రహ బహుమతి పొందింది. దాదాపు 35ఏళ్ళ కిందట ఈ వ్యాసకర్త బెంగుళూరు వెళ్ళి 'సంస్కార' చూసి వచ్చి 'జమీన్‌రైతు'లో సమీక్ష రాశాడు. ఆ సినిమా మీద తెలుగులో వెలువడిన మొట్టమొదటి సమీక్ష అది. బహుశా చిట్టచివరిది కూడా అదే కావచ్చు. కన్నడ చిత్రం కావడం వల్లనేమో, మన పత్రికలు, సమీక్షకులు దాన్ని అంతగా పట్టించుకోన్నారు కారు. "సంస్కార"ను గురించి చెప్పుకోవలసింది చాలావుంది ఎప్పటికీ.

— గోపి

## భానురాజు

12వ పేజీ తరువాయి

విమర్శ వుంది. ఏ విషయంలోనూ నిర్మొహమాటంగా వ్యవహరించలేని ఊగిసలాట ధోరణి, కఠినంగా చర్య తీసుకోలేని బలహీనత జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ పట్టు సడలడానికి కారణమైందనే వాదన ఒకటి వుంది. ఏది ఏమైనా నెల్లూరు జిల్లాలో పుచ్చలపల్లి సుందరయ్య, డాక్టర్ రామచంద్రారెడ్డిల తర్వాత పార్టీని నడిపించిన ఘనత జక్కా వెంకయ్య గారిదే.

ఆయన స్థానంలో ఇప్పుడు బాధ్యత స్వీకరించిన భానురాజు – అరుదైన వ్యక్తిత్వం కల్గినవాడు. ఏ పార్టీలో కూడా ఇంత అంకిత భావం కల్గిన వ్యక్తిని మరొకరిని చూడలేము. అదే అరచొక్కా అదే సైకిల్, అదే గొడ్డు చాకిరీ, అదే అగ్గిపెట్టంత ఇంటి కాపురం, అదే నిరుపేద జీవితం. ఎన్నేళ్లు గడిచినా అణువంత మార్పు లేని మనిషి భానురాజు. మహా సాత్విక స్వభావి. పెద్దగా నోరు పెంచి అరవడం, ఎవరి మీదనైనా కోపగించుకోవడం చూసి ఎరుగము. ఒకటికి మూడు సార్లు నెల్లూరు నుంచి ఎమ్మెల్యే పదవికి సిపిఎం అభ్యర్థిగా పోటీ చేశాడు. ఎన్నికల ప్రచారంలో కూడా ఆ డొక్కు సైకిల్ మీదనే కన్పించేవాడు. భానురాజుకు పార్టీయే జీవితం; పార్టీతోనే లోకం. అంత నెమ్మదితనం కల్గినవాడు, ఎంతో ఘటనా ఘటనా సామర్థ్యం కావలసిన సిపిఎం పార్టీ పెత్తనం ఎట్లా నిర్వహించగలడు అన్నది ప్రశ్న. అయితే పార్టీ పార్టీలో ప్రతి ఒక్కరికీ భానురాజు అంటే గౌరవభావం వుంది. మంచివాడన్న సానుభూతి వుంది. దానితో నెట్టుకరావాలి.

తనపై పార్టీ పెట్టిన పెనుభారాన్ని భానురాజు సమర్థవంతంగా నిర్వహించగలడని ఆకాంక్షిస్తున్నాము.

## కరెంట్ షాక్

5వ పేజీ తరువాయి

దీంతో సిబ్బంది ఇష్టా రాజ్యమైంది. విద్యుత్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొంది. అల్లూరు ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి ఈ వ్యవహారంలో జోక్యం చేసుకొని పరిస్థితి చక్కదిద్దాల్సి వుంది.

## ఈ డీలర్ అంటే దడ

కావలి వెంగళరావు నగర్‌లోని రేషన్‌షాపు డీలర్‌ను చూసి అధికారులు గడగడలాడుతున్నారు. ముగ్గురు అధికార పార్టీ కౌన్సిలర్లు ఇతనికి అండగా వుండడంతో ఇష్టారాజ్యమయ్యింది. ఈ డీలర్ అజమాయిషీలో రెండు వేలకు పైగా రేషన్ కార్డులున్నాయి. వాస్తవానికి ఈ కార్డులను నాలుగు షాపులుగా చేయాలి. కాని ఈ డీలర్ తన పలుకుబడితో అడ్డుకొంటున్నాడు. రేషన్‌షాపుకొచ్చే బియ్యం, చక్కెర, కిరోసిన్‌ను పథకం ప్రకారం బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నాడు. ఇతని తండ్రి గతంలో రెవెన్యూ వుద్యోగి కావడంతో పలువురు అధికారులు తృణమో ఫణమో స్వీకరించి డీలర్‌కు మద్దతు పలుకుతూ ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తున్నారు. కొత్త ఆర్డీఓ ప్రసాద్ ఈ వ్యవహారాన్ని పరిశీలించి ఈ డీలర్ వద్ద వున్న కార్డులను నాలుగు షాపులుగా విభజిస్తే ప్రజలకు రేషన్ అందుబాటులోకి వస్తుంది.

## అర్థాంతరంగా ఆగిన రోడ్డు పనులు

కప్పరాళ్లతిప్ప నుంచి చెంచులక్ష్మీపురం వరకు గత ఏడాది ప్రారంభించిన రోడ్డు పనులు అర్థాంతరంగా ఆగిపోయాయి. ఈ రోడ్డు నిర్మాణానికి 30 లక్షల రూపాయలు మంజూరయ్యాయి. కాంట్రాక్టర్ నాసిరకంగా కొద్దిమేర పనిచేసి అధికార పార్టీ నేతల సహకారంతో ఐదు లక్షలు బిల్లు తెచ్చుకొన్నాడు. ఈ పనిని కొత్త వారికి ఇవ్వక పోవడంతో కంకర రోడ్డుపై నడవలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వాహనాలు కూడా ఈ రోడ్డుపై వెళ్లడం కనాకష్టంగా వుంది. రోడ్డుపై లేస్తున్న దుమ్ము, ధూళికి చుట్టుప్రక్కల ప్రాంతీయులకు ఊపిరాడడం లేదు. అర్థాంతరంగా ఆగిన ఈ రోడ్డు పనులు తిరిగి ప్రారంభించేందుకు అల్లూరు ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి చొరవ చూపించాల్సి వుంది.

జమీన్‌రైతు
వెంకటరమణ విలాస్ మిద్దెపైన,
పొగతోట, నెల్లూరు - 1.
ఫోన్: 2327354



## సినిమా

# కత్రినా ఎంత కంత్రీదో!

ఆరడుగుల ఎత్తుతో నాజూగ్గా వుండి తన కళ్లతో మత్తెక్కించే కత్రినా కైఫ్ ఇప్పుడు సల్మాన్ అంటే పడి చచ్చిపోతుంది. సల్వార్ కమీజ్‌లను ధరిస్తూ ఈ మధ్య ఎక్కువగా విచారవదనంతో వుంటోందట. ఆమెను చూసి మాకూ చాలా బాధగా వుందంటూ ఆమె స్నేహితులు చెబుతున్నారు. కత్రినా మాత్రం నా సల్మాన్ చాలా కష్టాల్లో వున్నాడు. ఆయన్ను ఎవరు ఆదుకున్నా లేకున్నా నా కౌగిలిలో ఆయన్ను సేదతీర్చుకొనేలా చేయాలి. ఆయన కోసం నా గుండెల్లో ప్రేమాలయం కట్టాననీ, ఆయనతప్ప ఎవరికీ చోటు

### సల్మాన్ కోసం వల

లేదని బాహాటంగానే చెబుతోంది. పాపం. అసలే జైల్లో నుంచి వచ్చాడు. ఈమె ప్రేమ జైలు సల్మాన్‌కు పెద్ద లెక్క

### సూర్య, అసిన్‌ను కలిపిన చిత్రం

'గజని'లో హాటెస్ట్ పెయిర్‌గా సూర్య, అసిన్ పేరుపొందారు. వాళ్లిద్దరి కాంబినేషన్‌లో కొన్ని చిత్రాలు తయారవుతున్నాయి. తాజాగా గౌతమ్‌మీనన్ దర్శకత్వంలో లక్ష్మీ ప్రొడక్షన్స్ సంస్థ ఓ చిత్రాన్ని నిర్మిస్తుంది. విషయమేమంటే... సూర్యతో కలిసి 'జిలెందర్ ఔర్ కాతిల్' అనే సినిమాలో అసిన్ నటించింది. కానీ షూటింగ్ మధ్యలో అసిన్ వచ్చేసిందని వదంతులు వచ్చాయి. అందులో

తరువాయి 11వ పేజీలో



తనువంతా మీకే నంటున్న హీరోయిన్ తనుశ్రీదత్తా

# మెరవని బంగారం

అసలు కంటే కొసరు వచ్చిందే చాలనుకున్నాడు ఎవిఎం రత్నం. కొత్తగా పవన్‌కళ్యాణ్‌తో 'బంగారం' సినిమా తీశాడు. దాన్ని బయటకు తెచ్చుకోవడానికి నానా కష్టాలు పడాల్సి వచ్చింది. బయ్యర్లంతా చివరి నిమిషంలో హ్యాండ్ ఇచ్చి రూపాయి ఇచ్చే వాడు. అర్థ రూపాయి, పావలా అంటూ బేరమాడారు. విషయమేమంటే... రత్నం తన కుమారుడుతో 'ముద్దులకొడుకు' తీసుకున్న బయ్యర్లంతా అనాడు లాసయ్యారు. వాళ్లకే 'బంగారం' అమ్మాడు. కానీ రేట్ చాలా ఎక్కువ చెప్పేసరికి వాళ్లంతా ఒకటిగా అయి

### పాపం! రత్నం!!

రేటు తగ్గించి ఇచ్చారు. ఇప్పటికే లాస్‌లో వున్నా అని రత్నం ప్రాధేయపడ్డా వినలేదు. పైగా విక్రమ్ 'భీమా', తన ఇద్దరు కొడుకుల 'జాదు' చిత్రాల్ని కూడా మీకే ఇస్తానన్నా ఒప్పుకోలేదు. అప్పుడు రాజా ఎవడో రెడ్డి ఎవడో అంటూ... భీష్మించుకూర్చున్నారు. దీంతో 8కోట్ల డెఫిషిట్‌తో 'బంగారం' బయటపడ్డది. కానీ అది తొలిరోజే ధమాల్ అనేసింది. అంతకు ముందే ఈ చిత్రానికి తమిళ నటుడు విజయ్ హక్కులు పొందాడు. స్వర్గచిత్ర అప్పచ్చన్ నిర్మాత. తెలుగులో డైరెక్ట్ చేసిన ధరణినే తమిళంలోనూ డైరెక్ట్ చేస్తాడు. వ్యాపారంలో తెలివిగల రత్నం చాలా భారీగానే వాళ్ల దగ్గర నుంచి వసూలు చేశాడు. ఒకచోట పోయినా మరో చోట కొద్దిగా వచ్చాయన్న తృప్తితో వున్నాడు రత్నం.

# ఇదో "రొయ్య" ప్రేమ

అమ్మో రొయ్యలా... మనుషులకంటే భయమని చెబుతోంది బిపాసాబసు. అసలామె చాలా పిసినిగొట్టు. రొయ్యలంటే ఖరీదెక్కువ. పైగా ఖర్చే పెట్టని బిపాసా భయమని ఏదో సాకు చెబుతోందని... పకాపకా నవ్వేశాడు ఆమె ప్రియుడు జాన్

### బిపాసా సూత్రం

అబ్రహాం. పక్కనే ఆమె కూడా వుంది. ఈ టాపిక్‌లో బిపాస కల్పించుకొని మాట్లాడుతూ నేనెన్నో రొయ్యల్ని చూశాను. ఏ రొయ్య నాతో చనువుగా వుండలేదు. ఒక్క ఈ రొయ్య తప్ప. ఆ

తరువాయి 11వ పేజీలో

# రక్తి నుంచి భక్తికి

ఊర్మిళ

రంగీల చిత్రంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన ఊర్మిళకు ఈ చిత్రం తర్వాత పెద్దగా హిట్లు లేవు. దీంతో అవకాశాలు తగ్గిపోయాయి. బోలెడంత ఖాళీ సమయం దొరికింది. ఈ గ్యాప్‌లో వందల పుస్తకాలు చదివింది. వీటిలో ఎక్కువగా ఆధ్యాత్మిక, తాత్విక పుస్తకాలు వున్నాయట. ఇంకేముంది? తాను చదివిన విషయాలను అవతలి వారు విన్నా వినకపోయినా నాన్‌స్టాప్‌గా చెబుతోంది. ఆత్మ – పరమాత్మ – లౌకిక చింతన – ఐహిక సుఖం – మోక్షం – దైవ ప్రాప్తి గుర్చి చెబుతుంటే పరుగులెత్తే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతుందనేది ప్రాథమిక సమాచారం.

### జర్నలిస్టుగా మనీషా

జర్నలిస్టులంటే కారాలు, మిరియాలు నూరే మనీషాకొయిరాలా అన్వర్ చిత్రంలో జర్నలిస్టు పాత్రను చేస్తుంది. ఈ మధ్య న్యూయార్క్ యూనివర్శిటీలో ఫిల్మ్‌మేకింగ్ కోర్సును అధ్యయనం చేసుకొచ్చిన ఈ వెటరన్ తారకు దర్శకత్వం మీద మోజు పుట్టింది. ఇక నుంచి పని విషయంలో సెలక్టివ్‌గా వుంటా. నా ప్రతిభను వెలికితీసే పాత్రలే చేస్తా. అదీ మంచి

తరువాయి 11వ పేజీలో

# ప్రేమే నేరమౌనా?

సూపర్ ఫేం ఆయేషా టకియా ఒకే ఒక్క రోజులో హీరోయిన్ కాలేదు. బాలనటిగా, మోడల్‌గా తన సత్తా చాటుకొని తొలి సినిమాతోనే ప్రేక్షకులను కట్టిపడేసింది. ఇంతలోనే ఆయేషా ముంబాయిలో పలు హోటళ్ల నిర్వాహకుడు ఫరాన్‌తో ప్రేమలో

### ఆయేషా బాధ

పడిందన్న వార్తలొచ్చాయి. వెనువెంటనే గ్లామర్ పాత్రలు చేయనంది. దీంతో ఈమెకు చిత్రాలు తగ్గాయి. అయితే వీరిద్దరి పెళ్లి ఫరాన్ తండ్రికి ఏ మాత్రం ఇష్టం లేదన్న వార్త గుప్పుమంటుంది.

తరువాయి 11వ పేజీలో

# 'పోకిరి' మంచి పేరు తెచ్చుకున్నాడు

**చిత్ర సమీక్ష**

గ్రిద్దలూరుగోపాలరావు

'నేనెంత వెధవనో నాకే తెలియదు. ఒకసారి కమిటయితే నా మాట నేనే వినను. ఎవడు కొడితే తల దిమ్మ తిరిగి మెదడు గడ్డ కడుతుందో వాడినే నేను. నేను కిరాయి గుండాని కూడా. డబ్బు తీసుకొని హత్యలు చేస్తాను. అలా నేను క్రిమినల్‌ను కూడా". ఇలా ఒక కుర్రవాడు తనను గురించి సగర్వంగా చెప్పుకుంటాడు. అల్లరి పనులు చేస్తూ వుంటాడు. పెద్దవాళ్ల మాట వినడు వాడు. సరదా కోసం ఆడపిల్లల్ని ఆట పట్టించేస్తాడు. అందరితో ఊరకే జగడాలకు దిగుతాడు. ఈ కుర్రవాడికి వున్న లక్షణాలు ఇవన్నీ. అందువల్లే అందరూ అతన్ని "పోకిరి" అంటారు. మీరంతా అన్నట్టు నేను 'పోకిరినే' అని తనను గురించి తాను సర్టిఫికేట్ ఇచ్చుకుంటాడు. ఈ పోకిరి పేరు పండు. ఇతను పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందిన 'పోకిరి' చిత్రంలో హీరో.

హీరో అంటే ఆదర్శవంతుడు, సలక్షణమైన ధోరణిలో వ్యవహరించేవాడుగా వుంటాడు. కాని ఈ చిత్రంలో హీరోకు చెడు లక్షణాలు అంటగట్టి, పోకిరిగా పేరు బెట్టి పిలవటం సమంజసంగా వుందా అనే ప్రశ్న తలెత్తే అవకాశముంది. అలా ఈ హీరో పోకిరిగా మారటానికి బలమైన కారణమే వుంది. అదే ఈ చిత్రానికి కీలకమైన అంశం. పెద్ద సస్పెన్స్. ఈ సస్పెన్స్ చిత్రం చివరన తేటతెల్లమవుతుంది. పోకిరిగా ఈ హీరో సస్పెన్స్ వీడిన తర్వాత సెహభాష్ అని అందరూ అంటారు. పోకిరిగా మహేష్‌బాబు నటించాడు.

భూకబ్జాలు, వాటిని సాగించే ముఠాలను పోకిరి ఎదుర్కొంటాడు. రియల్ ఎస్టేట్‌లో వున్న మాఫియా వ్యవహారంతో పోరాటం సాగిస్తాడు. చట్టాన్ని అమలు పరచి న్యాయం చేకూర్చవలసిన ఒక పోలీస్ ఇన్‌స్పెక్టర్, శృతి అనే అమ్మాయిని ఆమె తల్లిని లైంగికంగా వేధిస్తుంటాడు. శృతి కుటుంబాన్ని పోకిరి ఆదుకుంటాడు. పోలీస్ అధికారికి బుద్ధి చెప్తాడు. మాఫియాకి వ్యతిరేకంగా పోరాటం సాగిస్తాడు. అందుకోసం భూ వివాదాల మాఫియా ఆలీభాయ్ (ప్రకాష్‌రాజ్) ముఠాతో చేతులు కలుపుతాడు. మంత్రి కొడుకు పాషా అనే ఒక నాయకుడి కూతుర్ని ప్రేమిస్తాడు. అతన్ని అడ్డం పెట్టుకుని ఆలీబాయ్ మనుషులు ఆమెకు మత్తు మందిచ్చి, ఆమెతో నీలి చిత్రాలను నిర్మిస్తుంటారు. అది తెలిసిన పోకిరి వారిని హతమారుస్తాడు. ఇలా సమాజంలో ఎన్నో అవినీతి పనులు, అక్రమాలు జరుగుతున్నాయి. చట్టాన్ని అమలు పరచి ప్రజలకు న్యాయం చేకూర్చవలసిన అధికారులు అమ్ముడు పోతున్నారు. వీటన్నిటిని చూసి సహించలేని ఒక మంచి కుర్రవాడు పోకిరి అవతారమెత్తి అన్యాయాలు, అక్రమాలపై ధ్వజమెత్తుతాడు. ఆలీబాయ్‌ని, అతని మాఫియా ముఠాను మట్టుబెట్టాడు. చిత్రం చివరన ఈ పోకిరి కుర్రవాడు ఒక ఐపిఎస్ అధికారి అని

తరువాయి 11వ పేజీలో

AUTO COP XS MP3 with 3 YEARS WARRANTY
CAR ZONE
EXTRA FITTING SHOW ROOM
Opp: పెట్రోల్ బంకు, కరెంటు ఆఫీసు సెంటర్, దర్గామిట్ట, నెల్లూరు-4.
Ph: 5529991, 2309790, Cell: 94406 91303

549 548 543 542 541
Silver Jubilee Year
MODERN SCHOOL
Saraswathi Nagar, Nellore
Ph : 2327788 , 2318877
We, the blossoming buds of
MODERN SCHOOL
Sweeten each tongue
with honeyed hundred percent
Spread the sweet scent of
delicious 92% distinctions
We bear the fruit of knowledge
We owe our gratitude to
the gardener of our Paradise
with a fitting farewell to our
High Alma Mater.
__ SSC Students of MODERN SCHOOL

A SCHOOL OF STYLISH ENGLISH
500 503 505 505 513 513 515
540 538 536 534 533 533 532
520 523 528 530

# సిపిఎంకు సరైన సారథి భానురాజు



నెల్లూరు జిల్లా మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా తుమ్మలగుంట ప్రపంచ భానురాజు నియమితులయ్యారు. ఇప్పటి వరకు ఈ పదవిలో జక్కా వెంకయ్య గారు వుండినారు. కాంగ్రెస్, టిడిపి వంటి పార్టీల జిల్లా యూనిట్లకు అధ్యక్షులు వుంటే, సిపిఎంకు కార్యదర్శి వుంటాడు. జక్కా వెంకయ్య గారు జిల్లా పెత్తనానికి ఎప్పుడు వచ్చారో మాకు గుర్తు లేదు. ఆయనకైనా జ్ఞాపకం వుందో లేదో మరి. ఈ విలేకరికి ఊహ తెలిసినప్పటి నుంచి సిపిఎం అంటే జక్కా వెంకయ్య గారే. ఆ పార్టీకి ఆయన జీవితం అంకితం. అందువల్లనే వయస్సు పైన బడినా, అనారోగ్యం బాధపెడుతున్నా ఆ బాధ్యతలోనే కొనసాగాడు. ఆయన జీవితంలో, శరీరంలో అదొక భాగం వంటిది మరి. దాన్ని వదలుకోవడం అంటే శరీరంలో ఒక అంగాన్ని కోసి వేరు చేయడం క్రింద లెక్క

నెల్లూరు జిల్లాలో సిపిఎం పార్టీని ఇటుక ఇటుకగా పేర్చి, ఒక మహా భవంతిగా తీర్చిదిద్దిన ఘనత వెంకయ్య గారిదే. జిల్లాలో వ్యవసాయ కూలీలను సంఘటితం చేసి, రైతాంగ పోరాటాలు నిర్వహించడంలో ఆయన పడిన శ్రమ, సాధించిన ఫలితాలు అద్భుతమైనవి. వాటివల్ల ఆయనకు హింసావాది అనే పేరు వచ్చిన మాట నిజం. అదే సమయంలో ఆయన పేరు చెప్తే గ్రామాలలో రైతులు జడుసుకునే భయం. జిల్లాలో కొన్ని గ్రామాలు కమ్యూనిస్టుల కంచుకోటగా మారడానికి కారకుడు వెంకయ్య గారే.

అయితే అదే సమయంలో గత పదిహేను ఇరవయ్యేళ్లుగా ఆయన అలసత్వం వల్ల జిల్లాలో, మరీ ముఖ్యంగా నెల్లూరు నగరంలో కమ్యూనిస్టు పార్టీ పోకడ పూర్తిగా మారిపోయింది అనే నింద కూడా మోశాడు. నారు కృష్ణయ్య, మార్కెట్ నాగేశ్వరరావు, తాటి రమణయ్య వంటి వారందరూ భూకబ్జాలు, రౌడీ పంచాయతీలు, అక్రమార్జనలు, తతిమా పార్టీల రాజకీయ నేతలతో అనైతిక సంబంధాలు పెట్టుకుని పార్టీని భ్రష్టు పట్టించారనే

తరువాయి 7వ పేజీలో



జొన్నవాడ దేవస్థానం పాలకమండలి ఛైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్న సన్నపురెడ్డి వేణుగోపాల్‌రెడ్డి

## హార్దిక శుభాకాంక్షలు

మా పెదనాన్నగారైన శ్రీ సన్నపురెడ్డి వేణుగోపాల్‌రెడ్డి గారు
శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం అధ్యక్షుడిగా
ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వారికి మా శుభాకాంక్షలు

ఎస్.వెంకటసిరిల్‌రెడ్డి
కోవూరు

ఎస్.హర్షితరెడ్డి
హైదరాబాద్

ఎస్.సాయిధీరజ్‌రెడ్డి
కోవూరు







# Dr.BEZAWADA GOPALA REDDY
## WOMEN'S ACADEMY
### A College Exclusively for Women

*(Affiliated to S.V.University, Tirupati)*

Sri Kasturi Devi Vidyalayam Campus, Dargamitta, Nellore. Ph: 2326461, Cell: 9347101780

We need not publicise our unique position in the field of education which is a well known fact.

However the market flaunts the performance which we hesitatingly have to follow suit to reveal our performance which is second to none. We need not speak about the atmosphere, ambience, the spacious laboratories, well seasoned faculty and the activities involved by the students other than academics. Our brand ambassadors are our old students. It is not the quantity alone. It is the quantity of quality that matters.

As per our tradition,
We are **first this year also with 87.8%** result

**Results**

1. Bio-Technology & Statistics .... 100%
2. Zoology & Chemistry .... 97.7%
3. Microbiology .... 93.6%
4. Physics .... 91.7%
5. Mathematics & Computer Science .... 90.3%

**Admissions are in progress**

**COURSES OFFERED : (ENGLISH MEDIUM ONLY)**

1. Mathematics - Physics - Computer Science
2. Mathematics - Statistics - Computer Science
3. Microbioloby - Zoology - Chemistry
4. Bio-Chemistry - Microbiology - Chemistry
5. Bio-Technology - Zoology - Chemistry

**CAMPUS PLACEMENT MISSION THROUGH JAWAHAR KNOWLEDGE CENTRE**

- Dr.Bezawada Gopala Reddy Women's Academy has great pleasure that they have been identified by Jawahar Knowledge Centre (JKC) which will come into effect from 6th June 2006
- The Objective of Jawahar Konwledge Centre (JKC) is to promote the Institute ⟺ Industry interaction, Where by the institution can produce readily employable graduates.
- Jawahar Knowledge Centre (JKC) is initiated by Institute for Electronic Governance, under IT & Communications department, Government of Andhra Pradesh

G.V.K. REDDY, *President* | S. RAGHAVA REDDY, *Principal* | J.V. REDDY, *Secretary & Correspondent*

Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.